# రక్తపు మరకలు కావాలా.. కాపాడుకునే నాయకుడు కావాలా?

- ప్రజలే నిర్ణయించుకోవాలి
- ఎమ్మెల్యే అరూరి రమేశ్
- డీసీసీబీ చైర్మన్ మార్నేనితో కలిసి ఐనవోలు మండలంలో ప్రచారం

ఐనవోలు, నవంబర్ 18: కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మండలంలోని నర్సింహులగూడెం, ముల్కలగూడెం, కొండపర్తి, వనమాలకనపర్తి, ఉడుతగూడెం, లింగమోరిగూడెం, రాంనగర్, ఒంటి మామిడిపల్లి గ్రామాల్లో శనివారం అరూరి డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు డప్పుచప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన అవకాశం, ప్రజల దీవెనలతో పదేళ్లపాటు కుటుంబ సభ్యుడిగా ఉండి కష్టసుఖాల్లో వెంటే ఉన్నానని అన్నారు. ఎన్నికల పండుగకు గంగిరెద్దులు వచ్చినట్లు వస్తున్న పలు పార్టీల నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తెలిపారు. కత్తి ఆయనది కాదు.. నెత్తి ఆయనది కాదు.. మాటలు చెప్పేటోళ్లు ఎన్నయినా చెబుతారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోలీస్ అధికారిగా పెద్ద హోదాలో పనిచేసి సార్ అనే పిలుపునకు అలవాటుపడ్డాడని, సామాన్యులను కూడా సార్ అని పిలవాలంటున్నాడని, తాను పదేండ్లు ప్రజల ఇంట్లో మనిషిలా ఉన్నానని చెప్పారు. కరోనా కష్టకాలంలోనూ మీ బిడ్డగా మీ మధ్యలోనే ఉన్నానని గుర్తు చేశారు. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి కావాలా? సామాన్యులతో సార్ అని పిలిపించుకునే వ్యక్తి కావాలో మీరే ఆలోచన చేయాలని కోరారు.

### కడుపులో పెట్టుకొని కాపాడుకుంటా

అటు బూటకపు ఎన్‌కౌంటర్లతో అమాయపు ప్రజలను కాల్చి చంపిన రక్తపు మరకలు ఉన్నాయని, ఎన్‌కౌంటర్ స్పెషల్ అధికారిగా బూటకపు ఎన్‌కౌంటర్లతో ఎన్నో కుటుంబాలకు భర్త, కొడుకులు, అన్నలు, తమ్ముళ్లు, అక్కలు, చెల్లెళ్లను కోల్పోయారని తెలిపారు. ఇప్పుడేమో ప్రజలకు సేవచేస్తానని వస్తున్నాడని, నాడు స్పెషల్ అధికారిగా చేసిన రక్తపు మరకలను వర్ధన్నపేట ప్రజలు ఇంకా మరువలేదన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్లలో ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకొని కాపాడుకున్నానని తెలిపారు. రక్తపు మరకలు చేసిన అధికారి కావాలా? కడుపులో పెట్టుకునే చూసుకునే సేవకుడు కావాలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా చివరికి వర్ధన్నపేటలో గులాబీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ స్టీరింగ్ ఢిల్లీ చేతిలో పెడితే మళ్లీ గల్లీలో పోరాటాలు చేయకతప్పదన్నారు. బీజేపీ కేంద్రంలో ఉండి తెలంగాణ రాష్ట్రానికి చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని, పన్నుల రూపంలో వేల కోట్ల రూపాయలు తీసుకొని తెలంగాణ ప్రజలకు ఆశించిన స్థాయిలో పదేళ్లలో ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే కేసీఆర్, కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మోహన్, రైతుబంధు సమితి అధ్యక్షుడు సంపత్‌కుమార్, ఆలయా కమిటీ చైర్మన్ జయపాల్, సొసైటీ చైర్మన్లు చందర్‌రావు, బాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి రవీందర్, నాయకులు గుంషావళి, సురేశ్, భాస్కర్, అరుణ్, సదానందం, అబ్బాస్‌అలీ, డీకే, ఏడీఆర్, రాజు, శంకర్ పాల్గొన్నారు.


వనమాలకనపర్తిలో మాట్లాడుతున్న అరూరి

### ఈ పాపకు, కుటుంబానికి అండగా ఉంటా..

ప్రచారంలో భాగంగా మొల్కలగూడెంకు వచ్చిన అరూరి, మార్నేనిలకు ఇటీవల తల్లి కోల్పోయిన చిన్నారి గువ్వల ప్రిన్సితో కలిసి తండ్రి గువ్వల ప్రశాంత్ వచ్చిన విషయం గమనించారు. వెంటనే స్పందించిన మార్నేని ఆ చిన్నారిని అరూరి అందించి, చిన్నారి పరిస్థితి వివరించారు. కాగా వెంటనే స్పందించిన ఆయన అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారికి, కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.


మొల్కలగూడెంలో చిన్నారిని ఎత్తుకొని అండగా ఉంటానని అంటున్న అరూరి, డీసీసీబీ మార్నేని


హసన్‌పర్తి: గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అరూరి

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై..

**గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి**

హసన్‌పర్తి, నవంబర్ 18: బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని వర్ధన్నపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేటకు చెందిన మాజీ మావోయిస్టులు శ్రీపతి జంపయ్య, రవి, పోలెపెల్లి భీమయ్యతోపాటు వివిధ పార్టీలను చెందిన సుమారు 50 మంది శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి అరూరి రమేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. పని చేసే నాయకుల్ని పార్టీ గుర్తించి వారికి అండగా ఉంటుందని సూచించారు. ఆత్మ జిల్లా డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు పోలెపెల్లి రాజుమైఖేల్, చుంచు రవీందర్, కుందూరు అనిల్‌రెడ్డి, జనుగాని శంకర్, అయ్యాల సాంబరెడ్డి పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ ఖాళీ

నయీంనగర్: రానున్న రెండు రోజుల్లో యూత్ కాంగ్రెస్ ఖాళీ అవుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని వారికి ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో శనివారం హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఆయన నివాస ఆవరణలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌తోపాటు పర్వతగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూడు దేవరాజ్ బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి అరూరి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని, ఇందుకు కారణం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాజు వ్యవహార శైలి బాగాలేకపోవడమేనని చెప్పారు.


గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అరూరి రమేశ్



వర్ధన్నపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

వర్ధన్నపేట, నవంబర్ 18: ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జోనా, ఎంఈవో రంగయ్య సూచించారు. మండల కేంద్రంలో ఫిరంగి గడ్డ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు శనివారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రభుత్వాలను ఎన్నుకునేందుకు ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చిందని తెలిపారు. విద్యార్థులు, అధికారులు ప్లకార్డులు, ఫ్లెక్సీలు పట్టుకొని ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్‌లు, రిసోర్స్‌పర్సన్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పార్టీ వీడడంతో నష్టమేమీ లేదు

**బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎల్లావుల కుమార్‌యాదవ్**

కాశీబుగ్గ, నవంబర్ 18: నగరంలోని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన, మాజీ జడ్పీటీసీ సారయ్య బీఆర్‌ఎస్ పార్టీని వీడడంతో ఎలాంటి నష్టంలేదని పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లావుల కుమార్‌యాదవ్ అన్నారు. వర్ధన్నపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకొని కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేస్తామన్నారు. సులోచన పార్టీని వీడడంతో కార్యకర్తలు సంబురాలు జరుపుకుంటున్నారని తెలిపారు. డివిజన్‌లో వారిపై ఉన్న వ్యతిరేకతతో బీఆర్‌ఎస్ పార్టీకి మరింత అనుకూలత చేకూరుతుందని అన్నారు.


కుమార్‌యాదవ్

# ‘అరూరి’ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి

వర్ధన్నపేట, నవంబర్ 18: బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. మండలంలోని ఇల్లంద, బీకేతండా, ఎన్‌ఎస్‌తండా, తాల్లకుంటతండాలలో అరూరి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే అరూరి గ్రామాలు, తండాల్లో అనేక రకాల మౌలిక వసతులను కల్పించారని తెలిపారు. గ్రామాల్లో అంతర్గత సీసీరోడ్లు, స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్ ఆధునీకరణ, రైతులకు రైతుబంధు, బీమా, ధాన్యానికి మద్దతు ధర కల్పించారని తెలిపారు. దీంతో రైతులు, ప్రజలు క్రమంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు. ప్రజలు అరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వర్ధన్నపేట పట్టణంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పాల్గొన్నారు.

### గంటూర్‌పల్లిలో..

హసన్‌పర్తి: మండలంలోని గంటూర్‌పల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం గ్రామ అధ్యక్షుడు గన్నోజు రవీందర్ శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కేతపాక సునీత, పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, మాజీ జడ్పీటీసీ సుభాశ్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు భగవార్‌రెడ్డి, సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ మల్లారెడ్డి, నాయకులు పాపిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రవి, దామోదర్‌రెడ్డి, కుమార్ బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, రమణారెడ్డి, జగన్‌రెడ్డి, మహిళా నాయకురాలు సుంకరి సక్కుబాయి, భాగ్యమ్మ, అరుణ, రాధమ్మ పాల్గొన్నారు.


ఇల్లందలో ఎంపీపీ, జడ్పీటీసీ ప్రచారం


గంటూర్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు


కొత్తపేటలో కార్పొరేటర్ షీభారాణి ప్రచారం


పర్వతగిరిలో రంగు కుమార్‌గౌడ్

### 14వ డివిజన్‌లో..

కాశీబుగ్గ: నగరంలోని 14వ డివిజన్‌లోని సుందరయ్యనగర్‌లో శనివారం ఇంటింటికీ తిరిగి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ ప్రచారం నిర్వహించారు. గంద్రాతి భాస్కర్, జంగం రాజు, కొత్తపల్లి అనిల్‌కుమార్ పాల్గొన్నారు. కాగా, నగరంలోని 3వ డివిజన్ కొత్తపేటలో కార్పొరేటర్ జన్ను షీభారాణీ అనిల్ ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి అరూరిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. 113వ బూత్ కన్వీనర్ ఇసంపెల్లి సంజీవ, సుదర్శన్, రాజు, శ్రీనివాస్, రాజేందర్, రవీందర్, కొండా కుమారస్వామి, నెరెళ్ల బిక్షపతి, చెన్నమల్ల బద్రి, జన్ను సతీశ్ పాల్గొన్నారు.

### పర్వతగిరి మండలంలో..

పర్వతగిరి: మండలంలోని పర్వతగిరి, ఏనుగల్లు, కొంకపాక, జమాల్‌పురం, చింతనెక్కొండలో శనివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షులు మేరుగు వెంకన్న, వివేక్ పాల్గొన్నారు.